

తండ్రి గెలుపుకోసం తనయుడి ప్రచారం 2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 03 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 104

# ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటా

- సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్నే రావాలి
- మార్కాపురం వైఎస్సార్సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని.. అవకాశం కల్పించండని, మీలో ఒక్కరిగా మీ అడుగుజాడల్లో నడుస్తూ మార్కాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. గురువారం కొనకనమిట్ల మండలంలోని సిద్ధవరం, ఉత్తరపల్లి, చెర్లోపల్లి, కుమ్మరపల్లి, చేరెడ్డిపల్లె, చిన్నారికట్ల, పెద్దారికట్ల గ్రామాల్లోని పలు వీధుల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఐఐసి చైర్మన్ జంకే వెంకట రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా ఆయా గ్రామాల్లోని ప్రతి గడపకు వెళ్లి జగనన్న పాలనలో అందించిన మంచిని వివరించారు. అనంతరం ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న మీ అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోలో ప్రధానమంత్రి మోదీ ఫోటో లేదన్నారు. మేనిఫెస్టో విడుదల సమయంలో బీజేపీ నాయకులు మ్యానిఫెస్టో పేపర్ను కూడా పట్టుకునేందుకు ఇష్టపడలేదన్నారు. చంద్రబాబు ఇచ్చిన పథకాలను కేంద్ర ప్రభుత్వమే నమ్మలేదన్నారు. ఇక ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోను ప్రజలు కూడా నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలను అందించిన జగనన్ననూ మళ్లీ సీఎం చేసుకునేలా ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలన్నారు. రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. కులాలు, మతాలు అనే తేడా లేకుండా సంక్షేమ పథకాలను అందించి పేదల మోములో చిరునవ్వులు పూయించిన జగనన్నను రానున్న ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించాలన్నారు. మీ పిల్లల భవిష్యత్తుకు 2లో

## ఎరిక్షన్ బాబుకు మద్దతిచ్చిన గోపాలకృష్ణ గొర్రెల మండి యాదవులు



అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలంలోని కుంట వద్ద ఎరిక్షన్ బాబును గోపాలకృష్ణ గొర్రెల మండి యాదవ ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికి సన్మానించారు.యాదవ సంఘం ప్రజలందరూ టీడీపీ వైపే ఉన్నామని,టీడీపీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని, ఎరిక్షన్ బాబు గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.అనంతరం ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని మరోసారి జగన్ మోహన్ రెడ్డి వస్తే ప్రజలుబ్రతికే పరిస్థితి ఉండదన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వస్తే సూపర్ సిక్స్ పథకాల ద్వారా సామాన్య ప్రజల ఆశలు నెరవేరుతాయని పేర్కొన్నారు.

## సంక్షేమ రథసారథికి మరోసారి పట్టం కట్టండి.

- కొమరోలు మండలంలో విస్తృత పర్యటన లో ఎమ్మెల్యే అభ్యర్థి కె పి



అగ్ని న్యూస్,కొమరోలు: సంక్షేమ రథసారథికి మరోసారి పట్టం కట్టాలని గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి కోరారు. గురువారం కొమరోలు లో విస్తృత పర్యటన చేశారు. స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పూలమాలలు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 2లో

## తండ్రి గెలుపుకోసం తనయుడి ప్రచారం

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని తుమ్మలచెరువు గ్రామం లో మార్కాపురం వైసిపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు గెలుపు కోసం తనయుడు అన్నా కృష్ణ చైతన్య గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అన్నా కృష్ణా చైతన్యకు సర్పంచ్ షాజహాన్ బేగమ్ గజమాలతో సాదర స్వాగతం పలికారు. అనంతరం గ్రామం లో ఇంటింటికి తిరిగి జగనన్న ప్రవేశ పెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించి రెండు ఓట్లు ఒకటి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్ధి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి, ఇంకోటి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు కు వేసి గెలిపించి పేదల ఆర్థిక వ్యవస్థ కు పక్షపాతిగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, జడ్పిటిసి వెన్నా ఇందిరా, మురారి వెంకటేశ్వర్లు, సూరెడ్డి సుబ్బారెడ్డి, వైసిపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటా

మొదటి పేజి తరువాయి

బంగారు బాటలు వేయాలంటే... పేదలందరికి మంచి జరగాలంటే... జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు.జిల్లా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ పేదల ముంగిట్లోకి వచ్చిన సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్నే రావాలన్నదే మన ఆకాంక్ష అన్నారు.అనంతరం ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాకు మహిళలు పెద్దఎత్తున మంగళహారతులతో స్వాగతం పలికారు. ముందుగా ఆయా గ్రామాల్లోని పలువురు వైసీపీ నాయకులు, పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సన్మానించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ ముఖ్య నాయకులు,వైసీపీ ప్రజా ప్రతినిధులు,వైసీపీ కుటుంబ సభ్యులు,కొనకనమిట్ల మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ రథసారధికి మరోసారి పట్టం కట్టండి.

మొదటి పేజి తరువాయి

గడపగడపకు తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి నిండు మనసుతో దీవించాలని కోరారు. సంక్షేమ పథకాలు వందకు వందశాతం పూర్తిచేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే చెందుతుందని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఒక ఓటు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి మరొక ఓటు వేసి ఆశీస్సులు అందజేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో వైసిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## పెద్దారవీడులో బీసీవై పార్టీ అభ్యర్థి రావిళ్ళ లక్ష్మీ ప్రచారం



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని దరిమడుగు గ్రామంలో గురువారం బీసీవై పార్టీ అభ్యర్థి రావిళ్ళ లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి తమ పార్టీ గుర్తు అయిన చెరుకు రైతు గుర్తుపై ఓట్లు వెయ్యాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ షాకిచ్చిన వాలంటీర్లు

**- ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన తిమ్మాపురంకు చెందిన 5 మంది వాలంటీర్లు**



అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. తిమ్మాపురం గ్రామానికి చెందిన 5 మంది వాలంటీర్లు మూకుమ్మడిగా తమ పదవులకు రాజీనామా చేశారు.అనంతరం స్థానిక సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.రాబోయే ఎన్నికల్లో తిమ్మాపురం పంచాయతీలో అశోక్ రెడ్డి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వాలంటీర్లు మర్రి మల్లికార్జున, మీనిగే మనోహర్, గద్దల రంగస్వామి, సప్పరపు వెంకటరమణ బాసికం వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## నాన్న కు ఒక్క అవకాశం ఇవ్వండి యర్రగొండపాలెం అభివృద్ధి చేసుకుందాం

**- డాక్టర్ గూడూరి చెల్సియా, అజిత్**

అగ్ని న్యూస్,దోర్నాల: మండలం అయినముక్కల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా, కుమారుడు గూడూరి అజిత్ ఇంటింటికి వెళ్లి బాబు సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరించారు.సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా, తమ తండ్రి ఎరిక్షన్ బాబు ను ఎమ్మెల్యే గా, మాగుంట శ్రీనివాస రెడ్డిని ఎంపీగా చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని కోరారు.3 సార్లు గెలిచిన నాయకులు నియోజక వర్గానికి చేసింది శూన్యమని, టీడీపీ అధికారంలోకి రాగానే వెలుగొండ పూర్తి చేసి, మార్కాపురం జిల్లా చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## టీడీపీలోకి 25 గిరిజన వైసీపీ కుటుంబాలు చేరిక

### - వైసీపీలో ప్రభుత్వంలో గిరిజనులకు చేసింది శూన్యం

### - ఐటీడీఏ రద్దుచేసిన ఘనత జగన్ దే



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: మండలంలోని గంజివారిపల్లి గ్రామ పంచాయతీ దద్దణాల గ్రామానికి చెందిన 25 చెంచు కుటుంబాలు యర్రగొండపాలెం పట్టణం లోని టీడీపీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరారు.వారికి ఎరిక్షన్ బాబు పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.టిడిపిలో తగిన గౌరవం కల్పిస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీలో ప్రభుత్వంలో గిరిజనులకు చేసింది శూన్యమని,ఐటీడీఏ రద్దుచేసిన ఘనత జగన్ దని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు
.

## చెవిరెడ్డి...అన్నా.. ల గెలుపు కొరకు మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల ప్రచారం



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని 49 , 50 బూత్ లలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపుకొరకు గడపగడప తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ మునిసిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు కు తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ ఛైర్మన్ కోరారు.ఈ కార్యక్రమములో కౌన్సిలర్లు,ఇంచార్జీలు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి చేరిన 30కుటుంబాలు



అగ్ని న్యూస్,గిద్దలూరు: అర్ధవీడు మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు,మాజీ ఎంపీపీ రవి కుమార్ వైస్సార్సీపీ మండల అధ్యక్షుడు పోతిరెడ్డి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ లోకి చేరారు.గురువారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి సోదరుడు కుందురు కృష్ణ మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలోకి చేరారు.ఈ సందర్భంగా వారందరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కేపి.కృష్ణ మోహన్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## ఉడుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం



అగ్ని న్యూస్,గిద్దలూరు: నగర పంచాయతీ లో గురువారం గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి బావమరిది డాక్టర్ ఉడుముల అశోక్ రెడ్డి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాల గురించి వాటి లబ్ధి గురించి భవిష్యత్తులో అవి కొనసాగే విధానం గురించి తెలియజేసి ఫ్యాను గుర్తుకే మీ ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి నీ, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించి మన బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందామని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని నడిపించాలి



అగ్నిన్యూస్,మార్కాపురం:ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని నడిపించాలని ఎంపిడిఓ తోట చందన తెలిపారు. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాహుల్ మీనా నేతృత్వంలో గురువారం స్వీప్ ర్యాలీ,ఎంపిడిఓ తోట చందన ఆధ్వర్యంలో మహిళలకు ఓటరు అవగాహన కోసం ప్రత్యేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు ఎలా బాధ్యతతో కుటుంబాన్ని నడిపిస్తారో ఓటు అనే ఆయుధం ద్వారా దేశాన్ని నడిపించాలని సూచించారు. డబ్బు తీసుకోకుండా, ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని మహిళా ఓటర్లను కోరారు. మే 13న ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. సెల్ఫీ పాయింట్ లో మహిళలు ఉత్సాహం గా సెల్ఫీ తీసుకున్నారు. ఓటు వేస్తామని సంకల్పించి సంతకము చేశారు. కార్యక్రమంలో డి ఎల్ డి ఓ సాయి కుమార్, కమిషనర్ కిరణ్, స్వీప్ నోడల్ అధికారి సుభాని, సందీప్‌లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అన్నా రాంబాబుకు పట్టం కడితే

# ప్రజల రుణం తీర్చుకుంటాం

### - ప్రచార కార్యక్రమంలో అన్నా సతీమణి, కోడలు




అగ్ని న్యూస్,మార్కాపురం: నియోజకవర్గంలో అన్నా రాంబాబుకు పట్టం కడితే ప్రజల రుణం తీర్చుకుంటామని అన్నా రాంబాబు సతీమణి దుర్గా కుమారి, కోడలు అనూష లు తెలిపారు. పట్టణంలో మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ గుంటక వనజాక్షి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో 35 వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు సతీమణి దుర్గా కుమారి, కుమార్తె సౌజన్య, కోడలు అనూష లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పట్టణంలోని అన్నా రాంబాబు ఇంటి నుండి బయలుదేరి వార్డు అంతా ప్రచారం నిర్వహించారు. వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు లను గెలిపించే దిశగా ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, వెన్నా ఇందిరా, గుంతక కృష్ణవేణి, శాతరాజు పల్లి అంజమ్మ, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అన్న రాంబాబు అభిమానులు, మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో చలివేంద్రం ప్రారంభం

### - దాతల చొరవను కొనియాడిన జడ్జి




అగ్ని న్యూస్, గిద్దలూరు: కోర్టు ఆవరణలో కక్షిదారుల దాహార్తిని తీర్చడం కోసం అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. సార మేరీ దానమ్మ చేతుల మీదుగా గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వేసవి కాలంలో చల్లనీటి క్యాన్లు ఏర్పాటు చేయడానికి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాలుగుళ్ల నాగ వెంకట శేష శయన రెడ్డి, మున్సిపాలిటీ కమీషనర్ సహకారంతో చొరవ చూపి చలివేంద్రం కోసం కృషి చేసి నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ రఘునాద్, ప్రెసిడెంట్ పాలుగుళ్ల నాగ శేష శయన రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉదయగిరి మల్లిఖార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ ఉస్మామ్ షరీఫ్, సంధ్యారాణి, సిద్దయ్య, సుధీర్, ముతుముల్ల రంగారెడ్డి, పిచ్చయ్య, సీనియర్ న్యాయవాదులు పిడతల రాజశేఖర్ రెడ్డి, కె.హిమశేఖర్ రెడ్డి, శివాపురం భాస్కర్ రావు, కె.రవి ప్రకాష్ బాబు, కాలువ సత్య సులోచన, పరదేశీ నిరంజన్, యస్. వి. చలపతిరావు,భూపతి ఐజాక్, రంగమోహన్, కటారు పోలీరెడ్డి, లావణ్య,ఫజిల్,కోర్టు స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు



## సంక్షేమం కొనసాగాలంటే వైసిపి కి పట్టం కట్టాలి

అగ్ని న్యూస్,గిద్దలూరు: సంక్షేమం కొనసాగాలంటే వైసిపి కి పట్టం కట్టాలనీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి కోరారు.నగర పంచాయతీ ఏడవ వార్డులో 2 వ రోజు వైఎస్ఆర్సిపి ప్రచారం లో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు గురించి తెలుపుతూ ప్రస్తుతం ఉన్న పథకాలు నిరంతరాయంగా అమలు జరగాలంటే ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఎమ్మెల్యే అభ్యర్థిగా కుందూరు నాగార్జున రెడ్డి ని గెలిపించుకోవాలని కోరుతూ కరపత్రాలను గడప గడపలో పంచుతూ వార్డు ప్రజల్లోకి దూసుకుపోతున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకురాలు గిద్దలూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బండారు నిర్మలా దేవి , షేక్ అబ్దుల్లా సుధాకర్ రెడ్డి,కాశీ రెడ్డి, అద్దంకి జనార్ధన్, అంజి ,కృష్ణవేణి, జానకి రంగనాయకులు,ఇబ్రహీం,అజ్మల్, కొండయ్య, ఖాదర్ , ఎస్కే మహమ్మద్, ఎస్.కె ఖాజావలి. తదితరులు పాల్గొన్నారు.

## మా మద్దతు ముత్తుముల అశోక్ రెడ్డి కే



అగ్ని న్యూస్, గిద్దలూరు: త్వరలో జరగనున్న ఎన్నికలలో పూర్తి మద్దతు ముత్తుముల అశోక్ రెడ్డి కే అని గిద్దలూరు ఆర్యవైశ్య సోదరులు తెలిపారు.ఎన్డీయే కూటమి మానిఫెస్టో లో సైతం ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ఆలోచించి తగు ప్రాధాన్యత కల్పించిన సందర్భంగా గిద్దలూరు ఆర్యవైశ్య సోదరులు నారాచంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతూ ముఖ్యంగా అశోక్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గిద్దలూరు ఆర్యవైశ్య సోదరులు నారా చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతూ గిద్దలూరు గురువారం ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. తమ పూర్తి మద్దతు మీకే అని తెలిపారు.



## వైఎస్సార్సీపీతోనే ముస్లిం మైనారిటీలకు ఆర్థిక, సామాజిక న్యాయం

అగ్ని న్యూస్,మార్కాపురం:పట్టణం లోని అయేషా మసీద్ ఏరియా (30వ,31వ వార్డ్ పరిది) లోని ముస్లిం కుటుంబల గడప గడపకు తిరిగి రానున్న ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ వైయస్సార్సీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, మార్కాపురం వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించాలని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు.పట్టణ వైకాపా అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మొఘల్ షంషీర్ అలీ బేగ్, డాక్టర్ మక్బుల్ బాష, వి( శాంత వార్డెన్ నజీర్, కౌన్సిలర్స్ నాసర్, కరీం బాషా,కో- ఆప్షన్ మెంబర్ అమీరుల్ ఖాన్,మౌలాలి, మొహమ్మద్, కరీముల్లా, సి యం ఖాసిం, చంద్ భాష, ఆసిఫ్ ఖాన్ పట్టణ,వార్డు ముస్లిం ముఖ్య నాయకులు, మైనార్టీ కమిటీలు, వార్డు నాయకులు, ముస్లిం కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)